RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ


మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 122 | మే 31 ఆదివారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 122 | May 31 Sunday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


పుప్పాల చెరవుకు హైడ్రా ఆపరేషన్ 2

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి తగ్గని భగభగలు



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలు కొనసాగుతుండటంతో పాటు తీవ్రమైన వడగాలులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అక్కడక్కడా అకస్మాత్తుగా ఉరుములతో కూడిన జల్లులు పడుతున్నప్పటికీ, ఎండల తీవ్రత మాత్రం తగ్గడం లేదు. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావం వల్ల ఈసారి నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం కానుందని, దీనివల్ల జూన్ నుండి అక్టోబర్ వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో పగలు తీవ్రమైన ఎండలు, రాత్రి లేదా తెల్లవారుజామున వర్షాలు కురిసే వింత వాతావరణం కనిపిస్తోంది. సుమారు 17 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటగా, మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే పెద్దపల్లి,

➤ మిగతా 2వ పేజీలో..

# పట్టణ పేదలకూ ఇందిరమ్మ ఇండ్లు

## మంత్రి పొంగులేటీ స్పష్టం

**హైదరాబాద్ జనసంఘర్షణ**
పట్టణ పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల పరిధిలోనే అత్యాధునిక ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. అర్హులైన పేదలకు తొలి విడత కింద మంజూరు చేసిన ఒక లక్ష గృహాలకు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తామని, ఏడాది వ్యవధిలోనే ఈ నిర్మాణాలన్నింటినీ పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేయబోయే సమగ్ర (ఇంటిగ్రేటెడ్) సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల మాదిరిగా పేద ప్రజలను వారి ఉపాధి ప్రాంతాలకు 30 నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఎక్కడో ఒకచోట పడేసే విధానానికి స్వస్తి పలుకుతున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక విభాగాలుగా



తీసుకుని, అక్కడి ప్రజలకు అదే ప్రాంతంలో ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ముఖ్యమంత్రి

➤ మిగతా 2వ పేజీలో..

## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్ బీభత్సం



**జైసల్మీర్ జనసంఘర్షణ**
రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా తారుమారైంది. శనివారం నాడు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భీకరమైన ఇసుక తుపాను (డస్ట్ స్టార్మ్) బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి ప్రాంతం నుండి ఒక్కసారిగా వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా దట్టమైన ఇసుక రేణువులు కమ్ముకున్నాయి. దీని ప్రభావంతో పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్ పరిధిలోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం అత్యధికంగా కనిపించింది. చురూ పరిసర జిల్లాల్లో గంటకు దాదాపు 60 నుండి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. కొండలంత ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్ని మింగేస్తున్నట్లుగా ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తీవ్రమైన ఈ ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా భానుడి భగభగలతో, ఎండ

➤ మిగతా 2వ పేజీలో..

## భారీ ఉగ్రదాడులకు వ్యూహం

### తొమ్మిది మంది అనుమానిత ఉగ్రవాదుల అరెస్ట్



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
దేశవ్యాప్తంగా పలు కీలక ప్రాంతాలలో భారీ ఉగ్రదాడులకు వ్యూహం రచించిన తొమ్మిది మంది అనుమానిత ఉగ్రవాదులను ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పట్టుబడిన నిందితులకు పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో పాటు, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో కూడా ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అరెస్ట్ అయిన వారిలో ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని, వీరితో పాటు కొందరు విదేశీయులు కూడా ఈ ముఠాలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి భారీగా అత్యాధునిక ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని రక్షణ దళాలు స్వాధీనం చేసుకున్నాయి. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, పవర్ ప్లాంట్లు వంటి అత్యంత

➤ మిగతా 2వ పేజీలో..

## అవసరమైతే ఆపరేషన్ సిందూర్ 2

**ముంబై జనసంఘర్షణ**
భారత సైనిక బలగాల సామర్థ్యంపై ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. దేశ రక్షణ కోసం అవసరమైతే 'ఆపరేషన్ సింధూర్ 2.0' చేపట్టేందుకు భారత సాయుధ దళాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. జల, స్థల, ఆకాశ మార్గాల్లో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు త్రివిధ దళాలు తమ పోరాట పటిమను నిరంతరం ఆధునీకరించుకుంటున్నాయని తెలిపారు. పుణెలో జరిగిన నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ) 150వ పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం కనిపిస్తున్న శాంతి తాత్కాలికమైనదే కావచ్చునని, అందుకే భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ రెండో విడతకైనా సైన్యం పట్టుదలతో సన్నద్ధమవుతోందని వివరించారు. రాబోయే రోజుల్లో యుద్ధాలు కేవలం సాంప్రదాయ పద్ధతుల్లో భూమి, ఆకాశం లేదా సముద్రానికే

➤ మిగతా 2వ పేజీలో..

## క్రమంగా తగ్గుతున్న పసిడి

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
దేశంలో పసిడి డిమాండ్ గణనీయంగా క్షీణించడంతో మార్కెట్లో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా దిగొచ్చాయి. కొనుగోళ్లు దాదాపు 70 శాతం మేర పడిపోవడమే ఈ ధరల తగ్గుదలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. క్రితం రోజు (శుక్రవారం) హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర 1,57,640 రూపాయలుగా నమోదు కాగా, 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయలుగా, అలాగే 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది.

➤ మిగతా 2వ పేజీలో..



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
31 శనివారం, మే 2026

## పట్టణ పేదలకూ ఇందిరమ్మ ఇండ్లు

**మొదటిపేజీ తరువాయి..** రేవంత్ రెడ్డి ఇచ్చే గొప్ప కానుకని అభివర్ణించారు. ప్రజా ప్రభుత్వ పథకాలను నేరుగా పేదల గుమ్మం వద్దకే చేర్చడమే తమ లక్ష్యమని మంత్రి వివరించారు. పరిపాలన సంస్కరణల్లో భాగంగా స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, సర్వే వంటి కీలక విభాగాల సేవలను ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ సమగ్ర భవనాల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడకుండా ప్రసిద్ధ రియల్ ఎస్టేట్ సంస్థల సహకారంతో వీటిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఫీనిక్స్ సంస్థ రాబోయే కొద్ది నెలల్లో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అప్పగిస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ లో నిర్మించే ఈ సముదాయంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు డి.ఐ.జి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (గోల్కొండ) ఆఫీసులు కొలువుదీరనున్నాయి. దీనివల్ల స్థానికులకు మరిన్ని వ్యాపార, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అలాగే, ఈ స్థలంలో వందలాది ఏళ్లుగా ప్రార్థనలు చేసుకుంటున్న ముస్లిం సోదరులు ఏటా రెండు సార్లు నమాజ్ నిర్వహించుకునేలా వీలు కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా.. ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి తగ్గని భగభగలు

**మొదటిపేజీ తరువాయి..** వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, భూపాలపల్లి, ఖమ్మం, ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రాల్లో వర్షపాతం కొంత మెరుగ్గా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా మాత్రం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, రైతులు తగిన పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కాగా, భారత వాతావరణ శాఖ విడుదల చేసిన దీర్ఘకాలిక అంచనాల ప్రకారం.. తెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్ సహా మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణం లేదా అంతకంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉంది, ఇది భూగర్భ జలాలు పెరగడానికి దోహదం చేస్తుంది. అయితే, ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వాతావరణం 2018 నాటి పరిస్థితులను తలపిస్తుందని, గత నాలుగైదేళ్లతో పోలిస్తే వర్షాలు తక్కువగానే ఉంటాయని వాతావరణ నిపుణులు (తెలంగాణ వెదర్‌మ్యాన్) అంచనా వేస్తున్నారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు పడినా.. ఆగస్టు, సెప్టెంబర్‌లలో వర్షపాతం తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. అయినప్పటికీ, తీవ్ర కరువు పరిస్థితులు ఎదురైన 2014-15 నాటి అంతటి దారుణమైన పరిస్థితి ఉండకపోవచ్చు. ప్రాంతాల వారీగా చూస్తే ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వర్షాల కొరత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని, జూన్ రెండో వారంలో రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేశారు.

## భారీ ఉగ్రదాడులకు వ్యూహం

**మొదటిపేజీ తరువాయి..** చేసుకుందని అధికారులు తెలిపారు. వీటితో పాటు భద్రతా బలగాలను కూడా లక్ష్యంగా చేసుకోవాలనే ఆలోచనలో వీరు ఉన్నట్లు విచారణలో తేలింది. ఈ ఉగ్ర నెట్‌వర్క్‌పై గత కొంతకాలంగా రహస్యంగా నిఘా ఉంచిన స్పెషల్ సెల్ పోలీసులు, సరైన సమయం చూసి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ ప్రభుత్వ లేదా ఇతర సంస్థల పాత్ర ఏ మేరకు ఉందనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. అలాగే ఈ ముఠాకు అందుతున్న నిధుల మూలాలను, విదేశాల్లో ఉండి వీరిని నడిపిస్తున్న హ్యాండ్లర్ల వివరాలను సేకరించే పనిలో పడ్డారు.
ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉందంటూ ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి వచ్చిన పక్కా సమాచారంతో రాజధాని నగరంలో పోలీసులు ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నిఘా విభాగాలు, కేంద్ర పారామిలిటరీ దళాల సమన్వయంతో అన్ని జిల్లాల పోలీస్ యూనిట్లను హైఅలర్ట్‌లో ఉంచారు. గతేడాది ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఈ తరహా కుట్రల్లో ఉన్నత విద్యావంతులు కూడా భాగస్వాములు అవుతుండటంతో పోలీసులు ప్రస్తుతం 'వైట్ కాలర్ ఉగ్రవాదం'పై ప్రత్యేకంగా దృష్టి సారించి గట్టి నిఘా ఉంచారు.

## పాలకులే హంతకులుగా మారుతున్నారు

**అభిషేక్ బెనర్జీపై దాడిని ఖండించిన మమతా బెనర్జీ**

**కోల్‌కతా, మే30 :** తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి జరగడంపై ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'పాలకులు హంతకులుగా మారుతున్నారు. బీజేపీకి ఇది సిగ్గుచేటు' అంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మండిపడ్డారు. 'అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితుడైన సంజు కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తానని ఇచ్చిన మాటకు అభిషేక్ బెనర్జీ కట్టుబట్టారు. సోనార్‌పూర్ వెళ్లారు. బీజేపీ దన్నుతో కొందరు దుండగులు మా జాతీయ ప్రధాన కార్యదర్శిపై అమానుషంగా దాడి చేశారు. అయినప్పటికీ ఆయన బీజేపీ గూండాల దాడిలో నష్టపోయిన

## క్రమంగా తగ్గుతున్న పసిడి

**మొదటిపేజీ తరువాయి..** అయితే శనివారం నాటికి ఈ ధరల్లో స్పష్టమైన మార్పు వచ్చింది. శనివారం ఉదయం సమయానికి 24 క్యారెట్ల బంగారంపై రూ. 600, 22 క్యారెట్లపై రూ. 550, మరియు 18 క్యారెట్లపై రూ. 450 చొప్పున ధరలు క్షీణించాయి. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ అందించిన తాజా సమాచారం ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో ఉదయం 11 గంటల ప్రాంతంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,57,040 రూపాయలకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద, 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద మార్కెట్లో కొనసాగుతోంది.

## రాజస్థాన్‌లో ఇసుక తుఫాన్ బీభత్సం

**మొదటిపేజీ తరువాయి..** వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వాన తాత్కాలికంగా ఉపశమనం కలిగించినప్పటికీ.. అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన అలజడి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో దాదాపు ఇలాంటి భీకర వాతావరణమే కనిపించగా, ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డైంది. రాష్ట్రంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ (×వీణ) నిరంతరం పర్యవేక్షిస్తోంది.

జైపూర్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇసుక తుఫాన్ కారణంగా రోడ్లు, వీధులు, జాతీయ రహదారులపై పూర్తిగా చీకటి కమ్ముకోవడంతో పాటు, బీకనీర్ నగరం మొత్తం ఇసుక పొగతో నిండిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జనం ఇళ్ల నుండి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ఇసుక దుమ్ముతో కూడిన గాలులు తీవ్రమవడంతో సాధారణ జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. భద్రతా కారణాల దృష్ట్యా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయగా, వ్యాపారులు తమ దుకాణాలను మూసివేశారు. పలుచోట్ల బలమైన గాలులకు పెద్ద పెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.

## అవసరమైతే ఆపరేషన్ సిందూర్ 2

**మొదటిపేజీ తరువాయి..** కీలకమైన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఈ ఉగ్రముఠా దాడులకు ప్రణాళిక సిద్ధం పరిమితం కాబోవని.. అంతరిక్షం (స్పేస్), సైబర్ నెట్‌వర్క్, కాగ్నిటివ్ డొమైన్లలోనూ వీటి ప్రభావం ఉంటుందని జనరల్ ద్వివేది విశ్లేషించారు. ఈ నేపథ్యంలో సైనిక మోహరింపులు, రక్షణ వ్యూహాల విషయంలో మిలటరీ వ్యూహకర్తలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని చెప్పారు. గతంలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ తన సైనిక సత్తాను, శత్రు స్థావరాలపై అత్యంత ఖచ్చితత్వంతో దాడి చేయగల సామర్థ్యాన్ని ప్రపంచానికి నిరూపించిందని గుర్తుచేశారు. ముమ్ముందు రాబోయే యుద్ధాల్లో సాంకేతికతతో పాటు ప్రజా విశ్వాసం, జాతీయ సమగ్రత కూడా అంతే కీలకమైన పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. గడిచిన పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఈ ఆధునీకరణలో యువత భాగస్వామ్యం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు. భవిష్యత్తు యుద్ధ తంత్రానికి అనుగుణంగా డ్రోన్ బెటాలియన్లు, దివ్యాస్త్ర బ్యాటరీలు, శక్తిమాన్ రెజిమెంట్లు, భైరవ్ బెటాలియన్లు వంటి అత్యాధునిక సాంకేతిక ఆధారిత సైనిక విభాగాలను రూపుదిద్దుతున్నట్లు వెల్లడించారు. రాబోయే రోజుల్లో నెట్‌వర్కింగ్, డాటా-సెంట్రిసిటీ అనేవి అత్యంత కీలకమైన వ్యూహాత్మక వనరులుగా మారనున్నాయని, అందుకే అన్ని సైనిక అకాడమీల్లో డ్రోన్ల వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు.

## ఎంపి అభిషేక్ బెనర్జీపై దాడి

**కోడిగుడ్లు, చెప్పులు విసిరిన స్థానికులు**

**ఇదంతా బిజెపి పన్నాగమన్న అభిషేక్**

**కోల్‌కతా, మే30 :** మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు సోనార్‌పుర్ వెళ్లిన ఆయనపై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. అభిషేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గో బ్యాక్ అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దాడి జరుగుతున్న సమయంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా.. భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు. అనంతరం చిరిగిన చొక్కాతో ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు భాజపానే కారణమని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. తనను చంపేందుకు ప్రయత్నించారని అన్నారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ ఘటనపై న్యాయపోరాటం చేస్తానని తృణమూల్ నేత పేర్కొన్నారు.

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

**వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్**

**హైదరాబాద్, మే30 :** హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

## హైడ్రా మరో భారీ అపరేషన్

**పుప్పాలగూడ పరిధిలో ముష్కిన్ చెరువుకు విముక్తి**

**హైదరాబాద్, మే30 :** హైడ్రా మరో భారీ అపరేషన్ చేపట్టింది. కబ్జాకు గురైన చెరువును పరిరక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ముష్కిన్ చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులో.. రూ.5,500 కోట్ల విలువైన కబ్జాలను తొలగించి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా.. చెరువు మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కబ్జా చేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ.. అభివృద్ధి మాటున కబ్జాకు ప్రయత్నించింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా.. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు, మిగతా అంతా పట్టాభూమి. అక్కడ ఎలాంటి నిర్మాణపనులు చేపట్టరాదనే నిబంధల్ని ఉల్లంఘించిన రియల్టర్లు.. పేదల పేరుతో గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. ఖాళీ చేయాలని రెండు నెలల సమయం ఇచ్చిన హైడ్రా .. హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్టను తొలగించింది.

## ఫిర్యాదుదారులకు అందుబాటులో పోలీసులు

**పనితీరు మెరుగు పర్చుకుని సాగాలి**

**టెక్నికల్ సేవల కోసం డిజిపి టెక్ టీమ్ ఏర్పాటు**

**పోలీస్ అధికారులతో డిజిపి ఆనంద్ సమీక్ష**

**హైదరాబాద్,** ఫిర్యాదుదారుల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీజీపీ ఆనంద్ సూచించారు. సీసీటీఎన్ఎస్ వ్యవస్థ పనితీరు సరిగా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎస్పీలు, పోలీస్ కమిషనర్ల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ, పాత పద్ధతులను విడిచిపెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబీ విభాగాలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణపై ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని సూచించారు. త్వరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, ఫుడ్ అడల్టేష్రన్ వింగ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. జూనియర్లు సీనియర్లకు గౌరవం ఇవ్వాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. టెక్నికల్ సేవల కోసం ప్రత్యేకంగా డీజీపీ టెక్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా ఎస్పీ, పోలీస్ కమిషనర్లు క్రైమ్ రివ్యూ తప్పకుండా నిర్వహించాలని, యూనిట్ హెడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని డీజీపీ ఆనంద్ ఆదేశించారు.

-

# మోడీ చేతిలో కీలుబొమ్మగా మారింది ఈడి

- పినరాయి విజయన్‌పై ఈడి దాడి అ ప్రజాస్వామికం
- యలమంచి రవికుమార్ హెచ్చరిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం, మే 30(జనసంఘర్షణ ):

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మన భారత దేశంలో జరుగుతున్న టిడిపి దాడులకు వ్యతిరేకంగా రోడ్డుపైన నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ మాట్లాడుతూ మొన్న కేరళ రాష్ట్రంలో సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ముఖ్యమంత్రి పినరాయు విజయన్ పై జరిగిన ఈడి దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ రోడ్డు మీద బైఠాయించి మోడీ చేతిలో కీలుబొమ్మలాగా పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా కేరళ రాష్ట్రంలో ఓ మచ్చలేని ముఖ్యమంత్రిగా రెండుసార్లు పది సంవత్సరాల పాటు పరిపాలన చేసిన వినరా ఈ విజయన్ పై దాడి చేయడం అప్రజాస్వామికమని హెచ్చరిక చేశారు, విజయన్ అదే ఇంట్లో సోదాలు నిర్వహించి తన కూతురు ఇంట్లో ఈడి సోదాలు నిర్వహించారు అయినప్పటికీ ఎటువంటి ఆధారాలు దొరకక తోక ముడుచుకొని సంతకాలు పెట్టి బయటకు వచ్చిన ఈడి మరి నరేంద్ర మోడీ ఏది చెప్తే అదే చేసే విధంగా చేస్తున్న పనులు మానుకోవాలని ఈడిని హెచ్చరిక చేశారు. విజయన్ సిపిఎం ప్రభుత్వంలో కరోనా టైం లో ఆ రాష్ట్రంలో కార్యకర్తడమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా అక్కడున్న వైద్య అధికారులను పంపే విధంగా ప్రయత్నం చేసిన మాజీ ముఖ్యమంత్రి పైన ఇడి దాడి చేయడం అనేది సరికాదని ముఖ్యంగా కమ్యూనిస్టులు పైన ప్రతిపక్ష పార్టీల పైన మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ఈడీ దాడులు నిర్వహించి భయప్రాంతాలు గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇట్లాంటి దాడులకు భయపడేది లేదని కమ్యూనిస్టులు బలంగా ఉన్నా లేకున్నా ప్రజా పోరాటాలకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచేది ఎర్రజెండా పార్టీలేనని ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వీడి అధికారులు కళ్ళు తెరిచి దాడులు మానుకోవాలని గుర్తు చేశారు. తానున్న కాలంలో ఇట్లాంటి దాడులకు పాల్పడితే బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీ కృష్ణ, మర్మం చంద్రయ్య చిలకమ్మ సరియం కోటేశ్వరరావు, శ్రీనుబాబు, రాజమ్మ, సమ్మక్క, కొమరం చంటి, కృష్ణ సాయి రెడ్డి, ఎండి బేగ్, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, కాక కృష్ణ, లింగరాజు, తాతారావు ,కల్లూరి వీరభద్రం, శ్రీను, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిధులు

- 12 లక్షల రూపాయలు 8 బోర్లులను కేటాయించడం జరిగింది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, మే 30(జనసంఘర్షణ ):

చర్ల మండల పంచాయతీలలో పూజరి గుడెం ప్రాంతంలో గ్రామ మహిళలతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించడం జరిగింది. అనంతరం లింగాపురం పాడు పంచాయతీలో అంజనేయస్వామి గుడి దగ్గర గ్రామ పెద్దల తో కొబ్బరికాయ కొట్టించాము. కేశవపురం పంచాయతీలో రాళ్ళగూడెంలో అంగన్వాడీ కేంద్రం దగ్గరలో మాజీ సర్పంచి కోరం నాగేంద్ర, కొబ్బరికాయ కొట్టారు కలివేరు పంచాయతీ లో సర్పంచి లక్ష్మినారాయణ తో కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించడం జరిగింది . శుక్రవారం 3 పంచాయతీలో ఈరోజు 4 పంచాయతీలలో మొత్తం 8 బోర్లలో 7 బోర్లు వేయించడం జరిగింది. వేసిన ప్రతీ బోరు లో నీరు పడటం అక్కడ ప్రజల అదృష్టంగా బావిస్తున్నారు. మొదటి విడతలో సుమారు 12 లక్షల రూపాయలతో 8 బోర్లను వేపిస్తున్నామని ప్రజలు మంచి ఎండాకాలంలో నీటి సమస్యను తీరూస్తునా కెసిఆర్ కి బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. 2 విడతలో ఇంకా కొన్ని పంచాయతీలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నాయి. వాటిని కూడా ఎంపి కి ప్రతిపాదనలుపంపిస్తున్నాము. అడగ్గానే చర్ల మండలానికి 8 బోర్లు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్ర కి చర్ల మండల బిఆర్ యస్ కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని కెసిఆర్ పరిపాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు ఈరోజు రాష్ట్రం అభివృద్ధి లో 10 సంవత్సరాల వెనుక వెళ్లింది మళ్లీ 2 సంవత్సరాల తర్వాత కెసిఆర్ పరిపాలన వస్తుంది. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది ప్రజలు ఆనందంగా ఉంటారు అని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో యవ నాయకులు కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ యస్ పార్టీ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన నిధుల నుండి 12 లక్షలతో 8 బోర్లు మంజూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, మే 30(జనసంఘర్షణ ):

చర్ల మండల పంచాయతీలలో పూజరి గుడెం ప్రాంతంలో గ్రామ మహిళలతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించడం జరిగింది. అనంతరం లింగాపురం పాడు పంచాయతీలో అంజనేయస్వామి గుడి దగ్గర గ్రామ పెద్దల తో కొబ్బరికాయ కొట్టించాము, కేశవపురం పంచాయతీలో రాళ్ళగూడెంలో అంగన్వాడీ కేంద్రం దగ్గరలో మాజీ సర్పంచి కోరం నాగేంద్ర కొబ్బరికాయ కొట్టారు, కలివేరు పంచాయతీ లో సర్పంచి లక్ష్మినారాయణ తో కొబ్బరికాయ కొట్టి బోరు ప్రారంభించడం జరిగింది. 3 పంచాయతీలో ఈరోజు 4 పంచాయతీలలో మొత్తం 8 బోర్లలో 7 బోర్లు వేయించడం జరిగింది. వేసిన ప్రతీ బోరు లో నీరు పడటం అక్కడ ప్రజల అదృష్టంగా బావిస్తున్నారు. మొదటి విడతలో సుమారు 12 లక్షల రూపాయలతో 8 బోర్లను వేపిస్తున్నామని ప్రజలు మంచి ఎండాకాలంలో నీటి సమస్యను తీరూస్తునా కెసిఆర్ కి బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ 2 విడతలో ఇంకా కొన్ని పంచాయతీలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నాయి. వాటిని కూడా ఎంపి కి ప్రతిపాదనలుపంపిస్తున్నాము. అడగ్గానే చర్ల మండలానికి 8 బోర్లు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్ర కి చర్ల మండల బి ఆర్ యస్ కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని కెసిఆర్ పరిపాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. ఈరోజు రాష్ట్రం అభివృద్ధిలో 10 సంవత్సరాల వెనుక వెళ్లింది మళ్లీ 2 సంవత్సరాల తర్వాత కెసిఆర్ పరిపాలన వస్తుంది. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది ప్రజలు ఆనందంగా ఉంటారు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యవ నాయకులు కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# అన్నదాతకు తీరని కష్టాలు.. జల్దిపల్లి వద్ద వడ్ల లారీ బోల్తా

లింగంపేట్ మండలం/మే 30/(జన సంఘర్షణ)

లింగంపేట్ మండలం జల్దిపల్లి గ్రామం నుంచి వడ్ల లోడుతో వెళ్తున్న లారీ శుక్రవారం రాత్రి నల్లమడుగు పెద్ద తండా వద్ద బోల్తాపడింది. రైతులకు ధాన్యం విక్రయ కష్టాలు ఇప్పట్లో తీరేటట్టుగా లేవు. నెలలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మగ్గిపోయిన వడ్లను ఎట్టకేలకు లారీలు ఎక్కించి రైస్ మిల్లులకు తరలిస్తుంటే..చాలా ప్రాంతాల్లో లారీలు బోల్తాపడి వడ్లు రోడ్ల పాలవుతున్నాయి. లింగంపేట్ మండలం , జల్దిపల్లి గ్రామం నుంచి వడ్ల లోడుతో వెళ్తున్న లారీ శుక్రవారం రాత్రి నల్లమడుగు పెద్ద తండా వద్ద బోల్తాపడింది. లారీలో సుమారు 800 బస్తాల ధాన్యం ఉండగా, ప్రమాదం కారణంగా అన్ని బస్తాలు రోడ్డుపై చెల్లాచెదురయ్యాయి. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అక్కడికి చేరుకున్న రైతులు ఆరోపించారు. ప్రమాద సమయంలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. వెంటనే స్పందించి వేరే లారీ ఏర్పాటు చేసి, ధాన్యం బస్తాలను రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నదాతలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



# భార్యా ఇంటికి ఆభరణం



భరించేది భార్య
బ్రతుకునిచ్చేది భార్య
చేరదీసేది భార్య!
ఆకాశాన సూర్యుడు
లేకపోయినా...
అక్కడ జగతికి వెలుగుండదు
ఇక్కడ ఇంటికి వెలుగుండదు!
భర్త వంశానికి సృష్టికర్త
మొగుడి. అంశానికి మూలకర్త!
కొంగు తీసి ముందుకేసినా...
చెంగు తీసి మూతి
తుడిచినా, ముడిచినా...
తనకు లేరు ఎవరూ సాటి!
ఇలలో తను లేని ఇల్లు..
కలలో ఊహకందని భావన!
బిడ్డల నాదరించి
పెద్దల సేవలో...తరించి!
భర్త నీ మురిపించి, మైమరపించి!
బ్రతుకు మీద ఆశలు పెంచి
చెడు ఆలోచనలు త్రుంచి!
భ్రమరంలా ఎదుగుతూ..
భర్తను భ్రమల నుండి క్రిందకు దించుతూ...
కళ్ళు కాయలు కాచేలా...
భర్త జీవితాన పువ్వులు పూయించే అనురాగమయి!
జీతం లేని పని మనిషి
జీవితాన్ని అందించే..
నీ మనిషి అయింది!
ఒకరి కొకరు...
తోడూ.. నీడా.... చిర కాలం!
జీవితంలో.... అలసి, సొలసినన మనసుకు..
అనురాగంతో...హాయి గోలిపింది!
సేద ధీరీన నవ వసంతంతో..
మరులు గొలిపింది!

ఏడేడు జన్మలకు...
నీతోనే ఉంటానంటూ...
నీ అడుగులో..అడుగేసి
నీతోనే..నడచి “సప్తపది” కి
షాక్షీభూతురాలైంది!
నీ జీవిత భాగస్వామిగా,
ముక్కోటి దేవతల సాక్షిగా
నీ ఇంటికి ఇల్లాలయింది!!
నీ భార్య గా...
నీ దేవత గా...
నీ ఆజ్ఞ! లేనిదే...
గడప దాటని నీ ఇల్లాలు!!
ఆజన్మాంతం...
నీ సేవలో...పరి తపించే
నీ అర్ధాంగి! నీలో..సగభాగం!
అదే... భార్యా,భర్తల బంధం!!

రచన:
మైలపల్లి మమతా నాగరాజు
99668 76796
ఎల్ ఐ జి -సి /529,సాగర్ నగర్,
విశాఖపట్నం జిల్లా ఆంధ్రప్రదేశ్.

# చర్ల అభివృద్ధిపై ఇన్‌చార్జి మంత్రితో తెల్లం వెంకట్రావు చర్చ

- ప్రత్యేక నిధులు, సెంట్రల్ లైటింగ్‌కు హామీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల, మే 30(జనసంఘర్షణ ) :

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి తో భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలానికి సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి పనులపై తెల్లం వెంకట్రావు సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా చర్ల మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రత్యేక నిధుల కేటాయింపు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి భద్రాచలం నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే చర్ల మండలంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చర్ల మండల అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ, పోలిన లంకరాజు, పొట్రూ బ్రహ్మానందరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బోధన్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

బోధన్/మే30/( జన సంఘర్షణ)



బోధన్ మండల్ చిన్నమావంది గ్రామం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం, చిన్నమావందికి వీరేశం బైక్‌పై వెళుతుండగా ఒకేసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. దీనితో అతని కాళ్లకు గాయాలయ్యాయి. బోధన్ 108 సిబ్బంది లక్ష్మణ్ కేశవ్ ప్రమాద చికిత్స చేసి బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

జన సంఘర్షణ
తెలుగు దినపత్రిక
ఆదివారం
31 మే 2026

# వీఓఏ ల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

❑ బీఆర్ఎస్ నేత సిలివేరి సత్యనారాయణ

ఇల్లందు మే 30 (జన సంఘర్షణ)

తెలంగాణ ఐకేపీ వీఓఏల కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బాణోత్ హరిప్రియా నాయక్ సూచనల మేరకు.. బీఆర్ఎస్ ఇల్లందు పట్టణ, మండల శ్రేణులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న వీఓఏలను కలిసి తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, సీనియర్ ఉద్యమ నాయకులు లాల్ సింగ్, మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, మాజీ టౌన్ మహిళా ప్రెసిడెంట్ నెమలి ధనలక్ష్మి మాట్లాడారు. మహిళలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం, 13 రోజులుగా మహిళా వీఓఏలు రోడ్లపై సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి ఐకేపీ, సెర్ఫ్ అనుబంధ వీఓఏల డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో వారి తరపున బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాడుతుందని హెచ్చరించారు. ఎన్నికల హామీ ప్రకారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పినట్లుగా.. వీఓఏల గౌరవ వేతనాన్ని రూ. 5 వేల నుండి కనీస వేతనం రూ. 20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు జీవో నెంబర్ 58 ని సవరించాలని, సాంకేతికత కోసం నెట్‌వర్క్ సౌలభ్యం కల్పించాలని, వీఓఏలను సీసీలుగా పదోన్నతి కల్పిస్తూ హెచ్ఆర్ పాలసీ, ఆరోగ్య బీమాను వర్తింపజేయాలని స్పష్టం చేశారు.



మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండున్నర ఏళ్ల కాలంలో మహిళలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొక్కు సరిత, నారాయణమ్మ, గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్ యాదవ్, సత్తాల హరికృష్ణ, మీర్జా బేగ్, రవికాంత్, ఎస్.కే. చాంద్ పాషా, వార రమేష్, పూదూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. వీఓఏల సమస్యలు తీరే వరకు తామంతా అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు.

**పూదూరి లక్ష్మీనారాయణ ప్రకటన**

"కాంగ్రెస్ ప్రభుత్వం వీఓఏల న్యాయమైన కోర్కెలను కాలరాయకుండా వెంటనే స్పందించి వేతనాలు పెంచాలి. నిరుపేద మహిళా ఉద్యోగుల పొట్టకొట్టేలా వ్యవహరిస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం దిగివచ్చేవరకు వీఓఏలతో కలిసి క్షేత్రస్థాయిలో ఉద్యమాలను ఉధృతం చేస్తాం."

# కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిన సీఐటీయూ: కొలగాని రమేష్

భద్రాచలం మే 30 (జన సంఘర్షణ)

కార్మిక సమస్యలపై యాజమాన్యాలతో ఎన్నో రాజీలేని పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన చరిత్ర ఒక్క సీఐటీయూకే దక్కుతుందని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొలగాని రమేష్ అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో గల చెన్నుపాటి లారీ ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల అడ్డా వద్ద సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1970 సంవత్సరంలో కామ్రేడ్ బి.టి. రణదివె నేతృత్వంలో సీఐటీయూ ఏర్పడిందని, ఆయన ఆశయాలతో నాటి నుండి నేటి వరకు ఎన్నో కార్మిక పోరాటాలను జయప్రదం చేశామని కొలగాని రమేష్ గుర్తు చేశారు. సీఐటీయూ ఎల్లప్పుడూ ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తూ కార్మికుల పక్షాన అండగా నిలిచిందని ఆయన కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకొచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మోదీ సర్కార్ తుంగలో తొక్కి 12 గంటలుగా మార్చాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకోవడం కోసం మరోసారి ఐక్య పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐటీయూ సీనియర్ నాయకులు నకిరేకంటి నాగరాజు ముందుగా సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యులు సంతోష్ కుమార్, నాయకులు దారిశెట్టి సతీష్ బాబు, అన్నం వెంకట్, సాయి, శ్రీను, ముత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి 9 మంది పట్టివేత

❑ కార్లు, మొబైళ్లు, నగదు స్వాధీనం

ఆర్మూర్/, మే 30/(జన సంఘర్షణ):

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెన గ్రామంలో నిర్వహించిన మెరుపు దాడిలో 9 మంది పేకాట రాయుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు, సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ సిబ్బంది శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంతెన గ్రామంలోని గురుడు కాపు సంఘం భవనంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. దాడి సమయంలో పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుంచి 10 మొబైల్ ఫోన్లు, 3 కార్లు, ఒక మోటార్ సైకిల్‌తో పాటు రూ.4,880 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లు, నిందితులను తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల కోసం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీయడమే కాకుండా సామాజిక శాంతిభద్రతలకు కూడా విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా కొనసాగుతోందని వెల్లడించారు. అక్రమ పేకాట, జూదం, మద్యం, మాదకద్రవ్యాలు తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన పోలీసులు, ప్రజలు తమ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యామ్నాయ ఆకర్షణీయ శీర్షికలు: మంతెనలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి, చీతా ఫోర్స్ మెరుపు చర్యలు.. 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్.

పేకాటపై ఉక్కుపాదం: వాహనాలు, మొబైళ్లు స్వాధీనం.

మంతెనలో అక్రమ పేకాట గుట్టురట్టు.. 9 మంది అదుపులో పోలీసులు పేర్కొన్నారు.




# ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌కు ఘన సత్కారం

❑ మానవ హక్కుల కమిటీ సత్కారం

ఇల్లందు మే 30 (జన సంఘర్షణ)

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇల్లందులో ఒక ప్రాముఖ్యమైన కార్యక్రమం జరిగింది. సంస్థ నేషనల్ చైర్మన్ మహమ్మద్ మోహినుద్దిన్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని అధికారికంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా, మండల కమిటీ సభ్యులు ఘనంగా కలిశారు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ గౌరవ సత్కార కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాకాటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుల సత్యం, మరియు దేరంగుల శంకర్ పాల్గొన్నారు. సంస్థ తరపున చైర్మన్‌కు వారు తమ మద్దతును, అభినందనలను తెలియజేశారు. వీరితో పాటు ఇల్లందు మండల అధ్యక్షుడు మహమ్మద్ గని, అభిబ్, మండల మహిళా అధ్యక్షురాలు మోకాళ్ళ శిరీష, ఉపాధ్యక్షురాలు కమటం వైశాలి, అలాగే సభ్యులు పామర్తి శ్రావణి, ఎలగందుల లావణ్య, కుంజ హేమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డీజీపీ సి.వి.ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం మే 30 (జన సంఘర్షణ)



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సి.వి.ఆనంద్‌ను కొత్తగూడెం శాసనసభ్యులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై వారు చర్చించారు. సి.వి.ఆనంద్ నేతృత్వంలో పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని, రాష్ట్రంలో ప్రజలందరూ స్వేచ్ఛగా, సురక్షితంగా జీవించే వాతావరణం ఉండాలని కూనంనేని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కూనంనేని సాంబశివరావు వెంట సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కె. జానిమియా తదితరులు పాల్గొన్నారు. నూతన డీజీపీకి వారు తమ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు

# అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ జన్మదిన వేడుకలు

❑ శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు, స్థానికులు.

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):







కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లోని గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్ జన్మదిన వేడుకలు అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రేష్ట ఐ క్లినిక్ లో జరిగిన వేడుకలో మిత్రుల సమక్షంలో కిరణ్ కేక్ కట్ చేశారు. మిత్రులు, స్థానికులు డాక్టర్ కిరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించ్చారు. ఈ వేడుకలో అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ & సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు), ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ ఎస్. కళ్యాణ్, హైకోర్టు అడ్వకేట్, కవి, రచయిత కొండూరి కోటిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులకు డాక్టర్ కిరణ్ జ్ఞాపికలు అందచేశారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులు, స్థానికులకు డాక్టర్ కిరణ్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# భార్య వేధిస్తోందని కారుణ్యమరణం కోరిన భర్త

గుజరాత్/మే30/( జనసంఘర్షణ)



గుజరాత్‌లోని సూరత్‌లో ఓ భర్త వేసిన పిటిషన్ చర్చినీయాంశమైంది. రెండవ భార్య మౌనిక, అత్త తారాబెన్, బామ్మర్ది దీపక్ తప్పుడు కేసులతో వేధిస్తున్నారని, కారుణ్యమరణానికి అనుమతించాలని బాబుబాబోయ్ పటేల్ కలెక్టర్కు విన్నవించారు. తన 12 ఏళ్ల కొడుకును చంపాలని చూశానని ఆవేదం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని లేదంటే తన మరణానికి పర్మిషన్ ఇవ్వాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపించారు.

# 138 కేసులు.. రూ.11.10 లక్షల జరిమానా: సీపీ


నిజామాబాద్/మే30/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజుల వ్యవధిలో డ్రంకెన్ డ్రైవ్ లో 138 మందికి మెజిస్ట్రేట్ రూ. 11.10,000, జరిమానా విధించినట్లు సిపి సాయి చైతన్య శనివారం తెలిపారు. నిజాంబాద్ బోధన్ ఆర్మూర్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచగా 9 మందికి వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు.




# నకిలీ జీవోలతో ఏకంగా ప్రభుత్వ భూమినే అమ్మకానికి పెట్టి బుక్కయ్యార

హైదరాబాద్/మే 30/(జన సంఘర్షణ)



హైదరాబాద్ శివారులో మరో భారీ భూకుంభకోణం వెలుగు చూసింది. ప్రభుత్వ భూమిని నకిలీ జీవోలతో రెగ్యులైజ్ చేసినట్లు చూపించి కోట్ల రూపాయలకు విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. గండిపేట సర్వే నంబర్ 18లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా అమ్మేందుకు కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తుల పేర్లపై క్రమబద్ధీకరించినట్లు చూపిస్తూ ఐదు నకిలీ ప్రభుత్వ జీవోలు వాట్సాప్, సోషల్‌మీడియా వేదికల్లో చక్కర్లు కొడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా గండిపేటకు చెందిన నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, నిమ్మల రాజేష్ ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పాస్‌బుక్స్, మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ పత్రాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ప్రభుత్వ భూమిపై హక్కులు సాధించేందుకు నిందితులు గతంలో హైకోర్టును ఆశ్రయించినట్లు గుర్తించారు. అయితే 2025 అక్టోబర్‌లోనే ఆ పిటిషన్లు కొట్టివేసినట్లు పోలీసులు తెలిపారు. అయినప్పటికీ తమకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేకపోయినా.. నిందితులు బొల్ల రమేష్, బ్రహ్మనాయుడుతో కలిసి ఎకరాకు రూ.3.5 కోట్ల చొప్పున భూమి విక్రయించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో నిమ్మల కుటుంబ సభ్యులు ఎంఓయూలపై సంతకాలు చేసి దాదాపు రూ.4 కోట్లు అడ్వాన్స్‌గా తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ డీల్‌కు సునీల్, రాధాకృష్ణ తదితరులు మధ్యవర్తిత్వం వహించినట్లు అనుమానిస్తున్నారు. కేసులో నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు.

## బూర్గంపాడు మండల కేంద్రంలో తప్పిన పెను ప్రమాదం

◆ **కరెంటు స్తంభాన్ని ఢీకొట్టిన లారీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూర్గంపాడు, మే 30(జనసంఘర్షణ ):

భూర్గంపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు సూచనతో యుద్ధ ప్రాతీ పాధికన విద్యుత్ పురుద్ధరణ పనులు చేపట్టిన విద్యుత్ శాఖ సిబ్బంది. బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ప్రమాదవశాత్తు లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం విరిగి పోవడంతో బస్టాండు, ప్రెస్ క్లబ్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు హుటాహుటిన అక్కడికి చేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు, అనంతరం ఏఈ ఉపేంద్ర తో మాట్లాడి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈరోజు గ్రామస్తులకు కరెంటు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన ఏఈ రాత్రి సమయంలోనే నూతన స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలను చేపట్టారు. రాత్రి సమయంలో కూడా విద్యుత్ సిబ్బందితో నూతన విద్యుత్ స్తంభం ను ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టిన ఏఇ ఉపేంద్ర కి విద్యుత్ సిబ్బందికి సర్పంచ్ నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ పై భూకబ్జా వ్యాఖ్యలను ఖండించిన తెలంగాణ జనసేన నాయకత్వం

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):




ప్రెస్ మీట్ మీ అడ్రస్ చేసిన వారు జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, స్టేట్ ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్కే సాగర్, పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి, జనసేన మహిళా నాయకులు, అడ్వకేట్ శిరీష , రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శంకరపల్లిలో ఉన్నటువంటి జాన్వాడ విలేజ్ 10 ఎకరాలు కబ్జా చేశారని, అది హైడ్రా పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 706 యఫ్ టి యల్ జోన్ లో ఉందని, నిరాధారణమైనటువంటి విమర్శలు చేయడం జరిగింది. అయితే 15 -12 -2014 జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆ పట్టా భూమిని చట్టబద్ధమైన పద్ధతిలో కొనుగోలు చేయడం జరిగింది. అధికారికంగా వారిపైన సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కూడా అవ్వడం జరిగింది. చట్టబద్ధంగా అదేవిధంగా మల్టిపుల్ మ్యూటేషన్ ,సబ్ డివిజన్, ఒక వ్యక్తికి ఒక కాత నెంబర్ ఏ ఉండాలని చెప్పటం హాస్యాస్పదం, ఎటువంటి అవగాహనా లేకుండా ప్రజలకి నిజాలు వినిపించాల్సినటువంటి జర్నలిస్ట్ అనే వ్యక్తి ఇటువంటి అసత్య విశ్లేషణలు చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం. పవన్ కళ్యాణ్ పైన ప్రాంతీయ విద్వేషాలని రెచ్చగొడుతూ వ్యక్తిగత హననం చేస్తూ తప్పుదోవ పట్టించాలనుకున్నటువంటి వ్యక్తులకు వారి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి.
ఈ శనివారం రోజు ఆయన చెప్తున్నటువంటి సర్వే నెంబర్లు ఉన్న ల్యాండ్ పూర్తి చట్టబద్ధమైనటువంటి లీగల్ రైట్స్ తో ఉన్నవి. ఈ వ్యాఖ్యలు కేవలం నిరాధారం అని ఖండిస్తూ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వర్ రావు, ఎన్. నాగేంద్ర, పండుగ సూర్య, పోలిబోయిన శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శెట్టి వంశీ మోహన్ యాదవ్

◆ **అభినందనలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్.**

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):



జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి మోహన్ యాదవ్ ఎంపికైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అభినందనలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆశీస్సులతో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. అరుణ్ కుమార్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ తెలంగాణ రాష్ట్ర జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షెట్టి వంశీ మోహన్ యాదవ్ ని నియమించగా ఆయనను బేరి రామచంద్ర యాదవ్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పర్యటించాల్సిన బాధ్యత షెట్టి మోహన్ యాదవ్ పై ఉందని గుర్తు చేశారు. బిసి కులాలను ఐక్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కులాల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. యువత బీసీల రాజ్యాం సాధించే వరకు ఉద్యమ బాట పట్టాలని కోరారు. ఆర్. కృష్ణయ్యను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బుజ్జసత్యం అధ్యక్షతన మాజీ స్పీకర్ మధుసూదన చారి, బీసీ ఉద్యమ నేతలు నారగోని గౌడ్, యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, కార్యదర్శి మేకల లలిత యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయిని, బీసీ సంఘాలటీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, జాతీయ బీసీ సంఘం నాయకులు వెంకటేష్ ముదిరాజ్, మల్లేష్ యాదవ్, రజక సంఘం లాల్ కృష్ణ పరిగి, పద్మశాలి సంఘం కిషోర్, గౌడ సంఘం కిరణ్, యాదవ్ సంఘం కృష్ణ, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, మేదరి మహేంద్ర సంఘం అశోక్, మైనార్టీ సంఘం రఫిక్, బిజీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజు, బీసీ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని శెట్టి వంశీ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

# యువకుడి ఇంటి ఎదుట యువతి ధర్నా..

◆ **పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని ఆరోపణ..**

◆ **పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి యువకుడు మోసం చేశాడని యువతి ఆరోపించింది. ఈ మేరకు బాధితురాలు ఎడపల్లి మండలం దుబ్బ తండాలో యువకుడి ఇంటి ఎదుట శనివారం ధర్నాకు దిగింది.**

ఎడపల్లి మండలం/మే 30/(జన సంఘర్షణ)

బోధన్, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి యువకుడు మోసం చేశాడని యువతి ఆరోపించింది. ఈ మేరకు బాధితురాలు ఎడపల్లి , మండలం దుబ్బ తండాలో యువకుడి ఇంటి ఎదుట శనివారం ధర్నాకు, దిగింది .దుబ్బ తండాలో..బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎడపల్లి మండలం దుబ్బతండాకు , చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పాడు. ఈ క్రమంలో ఆ యువతి గర్భవతి కాగా.. పెళ్లిచేసుకోవాలని కోరగా తిరస్కరిస్తూ వచ్చాడు. దీంతో విసుగు చెందిన సదరు



యువతి శనివారం దుబ్బ తండాలోని యువకుడి ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. బాధితురాలి కుటుంబ సభ్యులు సైతం ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. సదరు యువకుడిపై పోలీసు కేసు నమోదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.






# క్షణికావేశం రెండు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసింది..

◆ **అత్త కాటికి.. కటకటాల్లోకి వెళ్లిన కోడలు**

అనకాపల్లి జిల్లా/మే30/(జన సంఘర్షణ)

అత్తాకోడళ్లు అంటేనే కలహాల కాపురం అంటుంటారు. కానీ, ఆ కలహాలు హద్దులు దాటితే ఎంతటి ఘోరానికి దారితీస్తాయో చెప్పడానికి అనకాపల్లి జిల్లాలో జరిగిన ఈ ఘటనే ఒక ఉదాహరణ. చిన్న విషయానికే విచక్షణ కోల్పోయిన ఓ కోడలు అత్తపై చేసిన దాడి, చివరకు అత్తను కాటికి.. తనను కటకటాల్లోకి నెట్టింది. ఈ విషాదకర ఘటన చోడవరంలో కలకలం రేపింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన కరక పసలమ్మ తన కుమారుడు లక్ష్మణరావు, కోడలు నాగమణి మరియు మనవడితో కలిసి నివాసం ఉంటోంది. అయితే, ఆ ఇంట్లో అత్తాకోడళ్ల మధ్య తరచూ చిన్న చిన్న విషయాలపై మనస్పర్థలు, గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలోనే ఇటీవల కుటుంబ సభ్యులందరూ ఇంట్లో ఉన్న సమయంలోనే అత్తాకోడళ్ల మధ్య మాటామాటా పెరిగింది. ఈ ఘర్షణ కాస్తా పెద్దది కావడంతో కోడలు నాగమణి తీవ్ర ఆగ్రహానికి లోనైంది. క్షణికావేశంలో విచక్షణ మరిచి ఇంట్లో ఉన్న కర్ర చెక్క (దుడ్డు కర్ర) తీసుకుని అత్త పసలమ్మపై బలంగా దాడి చేసింది. ఈ దాడి కారణంగా పసలమ్మ ఎడమచేతికి నాలుగు చోట్ల తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది. భార్య చేస్తున్న దాడిని చూసి భయపడిన కొడుకు లక్ష్మణరావు కేకలు వేస్తూ గ్రామంలోకి పరుగులు తీశాడు. గ్రామస్థులు వెంటనే స్పందించి గాయపడిన పసలమ్మను అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అత్తపై దాడి చేసిన అనంతరం కోడలు నాగమణి భయంతో తన పుట్టింటికి పారిపోయింది. అటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పసలమ్మ పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయింది. తల్లి మరణంతో లక్ష్మణరావు చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, పసలమ్మ మృతికి కోడలు నాగమణే కారణమని




ప్రాథమిక ఆధారాలు సేకరించారు. పుట్టింట్లో తలదాచుకున్న నిందితురాలు నాగమణిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రావణి మీడియాకు వెల్లడించారు. చిన్నపాటి కోపం, క్షణికావేశం తెచ్చిన ముప్పు వల్ల అత్త ప్రాణాలు కోల్పోగా, కోడలు జైలుపాలైంది. అటు తల్లికి, ఇటు అమ్మమ్మకు దూరమై ఆ చిన్నారి మనవడు ఒంటరివాడయ్యాడు. ఈ ఒక్క ఘటన రెండు కుటుంబాలను కోలుకోలేని ఆవేదనలోకి నెట్టేసింది.

# నకిలీ జీవోలతో ఏకంగా ప్రభుత్వ భూమినే అమ్మకానికి పెట్టి బుక్కయ్యార

హైదరాబాద్/మే 30/(జన సంఘర్షణ)

హైదరాబాద్ శివారులో మరో భారీ భూకుంభకోణం వెలుగుచూసింది. ప్రభుత్వ భూమిని నకిలీ జీవోలతో రెగ్యులైజ్ చేసినట్లు చూపించి కోట్ల రూపాయలకు విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురిని నార్సింగి పోలీసులు అరెస్ట్ చేశారు. గండిపేట సర్వే నంబర్ 18లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా అమ్మేందుకు కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తుల పేర్లపై క్రమబద్ధీకరించినట్లు చూపిస్తూ ఐదు నకిలీ ప్రభుత్వ జీవోలు వాట్సాప్, సోషల్‌మీడియా వేదికల్లో చక్కర్లు కొడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా గండిపేటకు చెందిన నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, నిమ్మల రాజేష్ ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పాస్‌బుక్స్, మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ పత్రాలు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ప్రభుత్వ భూమిపై హక్కులు సాధించేందుకు నిందితులు గతంలో హైకోర్టును ఆశ్రయించినట్లు గుర్తించారు. అయితే 2025 అక్టోబర్‌లోనే ఆ పిటిషన్లు కొట్టివేసినట్లు పోలీసులు తెలిపారు. అయినప్పటికీ తమకు ఎలాంటి చట్టబద్ధ హక్కులు లేకపోయినా.. నిందితులు బొల్ల రమేష్, బ్రహ్మానాయుడుతో కలిసి ఎకరాకు రూ.3.5 కోట్ల చొప్పున భూమి విక్రయించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో నిమ్మల కుటుంబ సభ్యులు ఎంఓయూలపై సంతకాలు చేసి దాదాపు రూ.4 కోట్లు అడ్వాన్స్‌గా తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ డీల్‌కు సునీల్, రాధాకృష్ణ



తదితరులు మధ్యవర్తిత్వం వహించినట్లు అనుమానిస్తున్నారు. కేసులో నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయికిరణ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. మిగిలిన నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు.

# కోటగిరి సతీష్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు

◆ **ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా కమిటీ ఎంపిక**

కోటగిరి/మే/30(జన సంఘర్షణ)



తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ కామారెడ్డి జిల్లా నూతన కమిటీని శనివారం జిల్లా కేంద్రంలో ఎంపిక చేశారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేశం, రాష్ట్ర అధ్యక్షుడు కాదెపురం గంగారం ఆధ్వర్యంలో కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కుంటోళ్ల రాజయ్యను ఎంపిక చేయగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోటగిరి సతీష్, కోశాధికారిగా బొంపల్లి రాజేష్, వైస్ ప్రెసిడెంట్‌గా సాయిరాం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బస్వంత్, జాయింట్ సెక్రటరీలుగా కేసరి రాజు, మారిశెట్టి హనుమాన్లు, ప్రచార కార్యదర్శిగా బాలాజీని నియమించినట్లు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. బాన్సువాడకు చెందిన ఒకరు జుక్కల్ కు చెందిన జర్నలిస్టులకు జిల్లా కమిటీలో చోటు దక్కడంతో పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. యువ జర్నలిస్టులైన కోటగిరి సతీష్, మారుశెట్టి హనుమాన్లకు బాధ్యతలు అప్పగించడంపై అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్ కల.. సైబర్ క్రైమ్ కథ

విశాఖపట్నం:/మే30/(జన సంఘర్షణ)


విశాఖపట్నం: మనలో ఉన్న ఆశ, అత్యాశ, బలహీనతలే సైబర్ నేరగాళ్లకు అసలు పెట్టుబడిగా మారుతున్నాయి. ఒకప్పుడు భయపెట్టి దోచుకున్న సైబర్ క్రిమినల్స్.. ఇప్పుడు అత్యాశను అడ్డం పెట్టుకొని అందినకాడికి దోచేస్తున్నారు. తాజాగా తెలంగాణకు చెందిన ఓ డాక్టర్ భార్యకు సంబంధించిన సైబర్ నేర వ్యవహారం కూడా ఇదే తరహాలో జరిగింది. ఆమెకు టీవీ సీరియల్స్ అంటే పిచ్చి, నటన అంటే ప్రాణం. ఇంకేముంది.. ఈ విషయం తెలుసుకున్న ఓ సైబర్ నేరగాడు, టీవీ సీరియల్స్లో అవకాశం ఇప్పిస్తానంటూ నమ్మించి, ఆమె నుంచి రూ. 60 లక్షలకు పైగా గుంజుకున్నాడు. ఈ వ్యవహారంలో అత్యుత్సాహం ప్రదర్శించి బాధితులనే పక్కదారి పట్టించాలనుకున్న కంచరపాలెం పోలీసులు.. చివరికి అసలు విషయం తెలిసి ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి వచ్చింది. ఒక క్రైమ్ థ్రిల్లర్ సినిమా తరహాలో ఈ సైబర్ కథా చిత్రం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ట్విస్టుల మీద ట్విస్టులతో నడిచింది.

**బుల్లితెర నటిని చేస్తానంటూ వల**

ఆమె తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ఓ ప్రముఖ డాక్టర్ భార్యకు సోషల్ మీడియా వేదికగా విశాఖలోని మధురవాడ వాంబే కాలనీకి చెందిన జంబాడ లక్ష్మీ వరప్రసాద్ అనే నేరగాడు పరిచయమయ్యాడు. ఇష్టాయిష్టాలను తెలుసుకున్న వరప్రసాద్.. సీరియల్ నటికి ఉండాల్సిన అర్హతలన్నీ ఆమెకు ఉన్నాయంటూ పొగడటం ప్రారంభించాడు. తనకు తెలిసిన డైరెక్టర్ల సాయంతో టీవీ సీరియల్స్లో అవకాశం ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. ఒక ప్రముఖ చానల్లో త్వరలో ప్రారంభంకానున్న ఓ సీరియల్లో మంచి పాత్ర ఇప్పిస్తానని నమ్మించాడు. డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లకు, సదరు సంస్థకు డబ్బులు ముట్టజెబితే నటించే అవకాశం వెంటనే వచ్చేస్తుందంటూ ఆశపెట్టాడు. నటనపై ఉన్న పిచ్చితో ఆమె విడతల వారీగా దాదాపు రూ.60 లక్షల వరకూ చెల్లించింది. డాక్టర్ భార్యను పూర్తిగా నమ్మించి, ఆమె బ్యాంక్ ఖాతా వివరాలను తెలుసుకున్న నేరగాడు లక్ష్మీ వరప్రసాద్.. ఆ ఖాతాలోని భారీ మొత్తాన్ని తన విలాసాలకు వాడుకున్నాడు ఖాతాలోని భారీ మొత్తాన్ని తన విలాసాలకు వాడుకున్నాడు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మురళీనగర్ లోని ఒక కార్ల షోరూమ్ నుంచి రూ.22 లక్షలకు పైగా విలువైన లగ్జరీ కారును కూడా కొనేశాడు. దీని కోసం డాక్టర్ భార్యకు చెందిన క్యాథలిక్ సిరియన్ బ్యాంక్ ఖాతా నుంచి రూ. 22,43,083 లను నేరుగా ఆ కార్ల షోరూం బ్యాంకు అకౌంట్కు మళ్లించేశాడు.

**మోసం గ్రహించి పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**

లక్షలు గుంజుతున్నా సీరియల్ అవకాశం విషయంలో మాట మారుస్తుండటంతో, తాను మోసపోయానని సదరు డాక్టర్ భార్య ఆలస్యంగా గ్రహించింది. వెంటనే ఆమె తెలంగాణలోని మణుగూరు సైబర్ సెల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన తెలంగాణ పోలీసులు నేరానికి వాడిన సొమ్ము జమయిన విశాఖలోని కార్ల షోరూం బ్యాంక్ ఖాతాను సీజ్ చేశారు. దీంతో ఆందోళనకు గురైన కార్ల షోరూం యజమాని విశాఖలోని కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కార్ల షోరూం ప్రతినిధులు ఫిర్యాదు చేసిన వెంటనే విశాఖ పోలీసులు కేసు నమోదు చేయకుండానే, హుటాహుటిన ఒక ఏఎస్ఐ స్థాయి అధికారిని విశాఖ నుంచి నేరుగా తెలంగాణలోని డాక్టర్ నివాసానికి పంపించారు. కారు షోరూంకు తక్షణమే డబ్బులు



చెల్లించాలంటూ డాక్టర్ దంపతులను ఆ అధికారి బెదిరించినట్లు సమాచారం. తాము అసలైన బాధితులమని నెత్తీనోరు బాదుకుంటున్నా కనీసం పట్టించుకోలేదని వైద్య దంపతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే కంచరపాలెం పోలీసులు బెదిరింపులకు దిగడంతో డాక్టర్ దంపతులు గట్టిగా ఎదురుతిరిగారు. తాము నిందితులం కాదని, బాధితులమని, ఇప్పటికే తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు చేశామని, వారే దర్యాప్తులో భాగంగా ఈ అకౌంట్లను ఫ్రీజ్ చేశారని గట్టిగా వాదించారు. తమ వద్ద ఉన్న కేసు వివరాలను, ఎఫ్ఐఆర్ డాక్యుమెంట్లను వైజాగ్ పోలీసులకు చూపించారు. అక్కడ అప్పటికే కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని గ్రహించిన వైజాగ్ పోలీసులు ఇక చేసేదేమీ లేక తెలంగాణ నుంచి వెనుదిరిగారు. తెలంగాణ పోలీసుల దర్యాప్తు స్పీడుకు, డాక్టర్ దంపతుల రివర్స్ ఎటాక్కు షాకైన కంచరపాలెం పోలీసులు వైజాగ్ చేరుకున్నాక అధికారికంగా కేసు నమోదు చేశారు. కార్ల షోరూం యజమాని ద్వారా లిఖితపూర్వక ఫిర్యాదు తీసుకున్నారు. ప్రధాన నిందితుడు జంబాడ లక్ష్మీ వరప్రసాద్పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# గాంధీభవన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం సమావేశం

◆ పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్.

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):

శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో ఉన్నటువంటి ఇందిరా భవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ ఆధ్వర్యంలో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గశీ సమావేశంలో కార్యక్రమంలో బండి రమేష్ పాల్గొనడం జరిగింది. యఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. పార్లమెంటు పరిధిలోని అసెంబ్లి నియోజకవర్గాల్లో బూత్ లెవెల్ ఏజెంట్లను మరియు అన్ని డివిజన్లకు అధ్యక్షులను మరియు ఇతర అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమావేశాన్ని ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ తెలియజేశారు. పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన సలహాలు సూచనలను సమావేశంలో వివరించారు.కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బి ఎల్ ఎ ల



నియామకాలపై నిర్వహించిన సమావేశాలపై పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ పూర్తి స్థాయి నివేదికను అందించి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను అంద చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి మండలం 6వ రోజు నిరవధిక సమ్మె ఐకెపి వివోఏ

కోటగిరి,/ మే 30/(జన సంఘర్షణ)

తెలంగాణ ఐకెపి వివోఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ (స్వతంత్ర యూనియన్) రి. నే 302/2022, కోటగిరి మండల్ కమిటీ ఆధ్వర్యంలో కోటగిరి మండల కార్యాలయం ముందు 6వ రోజు సమ్మెను కొనసాగించడం జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నికలకు ముందు వివోఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ కనీస వేతనం 26 వేల రూపాయలను మేము అధికారంలోకి వస్తే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే విషయంపై ప్రభుత్వంతో పలుమార్లు విన్నవించినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రోజు తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ (సీతక్క) ుఅసెంబ్లీ సాక్షిగా వివోఏలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారు. వీఓఏ ల కుటుంబాలకు 26 వేల రూపాయల వేతనాన్ని ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ఈరోజు తాను అధికారంలోకి వచ్చిన తర్వాత 18,000 మంది వివోఏలా బ్రతుకులు మారుతాయని కోటి ఆశలతో ఎదురుచూడడం జరిగింది. కానీ ఈరోజు గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రిగా ఉంటూ, ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న కనీసం సమస్యలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ ప్రభుత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తా ఉంది. కానీ ఆ కోటి మంది బతుకులను బాగు చేసే విఓఏలకు మాత్రం ఈ ప్రభుత్వం పట్టించుకునే పాపాన పోలేదు. పనుల మీద పనులు చెబుతూ పని భారాన్ని పెంచుతుంది తప్ప వేతనాలు పెంచడం లేదు. మొన్నటికి మొన్న సెర్ప్ సీఈఓ గ్రామ సంఘాలు లాభాల్లో ఉంటే అందులో నుండి 25 వేల వరకు వేతనము తీసుకోవచ్చు



అని సమ్మెను నీరుగార్చడం కొరకు జీవోను ఇవ్వడం జరిగింది.కానీ మేము ప్రభుత్వాన్ని ఒకటే కోరుతా ఉన్నాము గ్రామ సంఘాల నుండి వేతనం కాదు మాకు సెర్ప్ నుండి వేతనం కావాలని ఈరోజు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నశీ

**మా డిమాండ్లు::**

1) వివో ఏ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.
2) సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నాం.
3) అర్హులైన వివో ఏళ్లకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.
4) వివో ఏ లకు సాధారణ భీమా, ప్రమాద బీమా, ఆరోగ్య భీమాను 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.
5) ట్యాబ్ సౌకర్యం కల్పించి నెట్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం.
6) 58 జీవోను సవరణ చేసి జాబ్ చాటును ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

యొక్క డిమాండ్ల పైన ప్రభుత్వం వెంటనే స్పందించి 18,000 మంది ఆదుకోవాలని కోరుతున్నాము. ఈ సమస్యల పైన ప్రభుత్వ స్పందించని ఎడల యొక్క సమ్మెను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివోఏల మందరము కలిసి ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో వీఓఏ ల సంఘం అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు, శోభ, కార్యదర్శి రాజు, కోశాధికారి, రమేష్, సహాయ కార్యదర్శి శిరీష వివిధ గ్రామాల ఐకేపీ గ్రామ సంఘం సహాయకులు మండల వివో ఏలు పాల్గొనడం జరిగింది.

# నిరుపేద కుటుంబాలకు ఇల్లు అందించడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం

◆ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ.

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):



కూకట్పల్లి నియోజకవర్గం కైతలాపూర్లో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లలో తొలి ఇళ్లను అందుకున్న అమృత్నగర్ తాండా వాసులు ఆనందం వ్యక్తం చేశారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ నిరుపేద ప్రజలకు అండగా నిలిచి, అమృత్నగర్ తాండా వాసులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. "మీ కష్టాలు తీరుస్తాం, మీ జీవితకాల కల అయిన సొంతింటి స్వప్నాన్ని నిజం చేస్తాం" అని ఇచ్చిన హామీని నెరవేర్చారు. నాయకత్వంలో ఉండాల్సిన ప్రధాన లక్షణం మాట నిలబెట్టుకోవడమే అని మరోసారి నిరూపించారు. "హామీ ఇచ్చాం,నెరవేర్చా,"థాంక్యూ రమేష్ అన్న,థాంక్యూ రేవంత్ రెడ్డి సార్ ఏళ్ల తరబడి ఎదురు చూసిన నిరుపేద కుటుంబాలకు ఇల్లు అందించడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం."చెప్పిందే చేస్తాం. చేసినదే చెబుతాం, అదే కాంగ్రెస్ పార్టీ అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ అన్నారు.

# గాయపడిన మహిళా కార్మికురాలికి రూ.1.75 లక్షల నష్టపరిహారం అందజేత



హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):

కూకట్పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హెచ్పీ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న గాయత్రి ప్రైవేట్ లిమిటెడ్లో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో ఆమె కుడి చేయి రెండు వ్రేలులు తీవ్రంగా చితికిపోయాయి. ప్రమాదం అనంతరం సంస్థ యాజమాన్యం ఆమెకు వైద్య చికిత్స అందించినప్పటికీ, నష్టపరిహారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కార్మికులు ఆరోపించారు. దీంతో తోటి కార్మికుల సూచన మేరకు బాధిత మహిళ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయాన్ని ఆశ్రయించి తన సమస్యను వివరించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి, సంస్థ యాజమాన్యాన్ని కలిసి బాధిత కార్మికురాలికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం యాజమాన్యంతో పలు దఫాలుగా చర్చలు జరిపి, బాధితురాలికి నష్టపరిహారంగా రూ.1,75,000/- అందించేలా ఒప్పించారు. దీంతో శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ బాధిత కార్మికురాలి కుటుంబ సభ్యులకు రూ.1,75,000/- విలువైన చెక్కును అందజేసింది. తమకు న్యాయం జరిగేలా కృషి చేసిన కార్మిక నాయకుడు రవికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ చారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# KMR జర్నలిస్ట్ అసోసియేషన్ ఐక్యతతో పనిచేయాలి : మున్సిపల్ చైర్ పర్సన్




కామారెడ్డి/మే30/( జన సంఘర్షణ)

ఎస్సీ ఎస్టి జర్నలిస్టు అసోసియేషన్ ఐక్యతతో పనిచేసే ఆదర్శంగా నిలవాలి, కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ సూచించారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్టి అసోసియేషన్ ప్రథమ మహాసభ నిర్వహించారు జర్నలిజం ప్రజలకు అధికారులకు సమానవయంతో పనిచేసి సమస్యను పరిష్కరించాలన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో సెక్యూరిటీ బ్యూరో, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్

హైదరాబాద్ మహానగరం/ మే 30/(జన సంఘర్షణ)

వరుసగా ఏసీబీ దాడులు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి మాత్రం విచ్చేవిడిగా కొనసాగుతుంది. ఈ శాఖ, ఆ శాఖ అనే తేడా లేకుండా కింది స్థాయి నుంచి మొదలుకొని ఉన్నత స్థాయి వరకు నిధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు కాసులకు పడుతూ ఎసిబికి చిక్కుతున్నప్పటికీ అవినీతి మాత్రం ఆగడం లేదు. ఈ వారం రోజులని నాలుగు భారీ అవినీతి తిమంగళాలు ఎసిబికి చిక్కాయి. తాజాగా హైదరాబాద్ మహానగరంలో సైబర్సెక్యూరిటీ బ్యూరో, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏసీబీ వలలో చిక్కుకున్నారు హైదరాబాద్, టీజీ సైబర్సెక్యూరిటీ బ్యూరోకు చెందిన పోలీస్ ఇన్స్పెక్టర్, నిందితుడైన బతుల మహేందర్పై నేరపూరిత దుష్ప్రవర్తన ఆరోపణలతో ఒక కేసు నమోదు చేయబడింది. హైదరాబాద్, సీసీపీఎస్, టీజీసీఎస్బీలో నమోదైన సైబర్ ఫ్రాడ్ కేసులో ఫిర్యాదిదారుడికుటుంబ సభ్యులను, స్నేహితులను ఇరికించకుండా ఉండేందుకు, అధికారికంగా సహాయం చేస్తానని చెప్పి, ఏఓ గతంలో ఫిర్యాదిదారుడి నుండి రూ.9,00,000 లంచం డిమాండ్ చేశారు. ఆ డిమాండ్లో భాగంగా, ఏఓ ఇప్పటికే ఫిర్యాదిదారుడి నుండి రూ.5,00,000 లంచం పాక్షిక చెల్లింపును నగదు రూపంలో స్వీకరించారు. తదనంతరం, 30.05.2026న, ఏఓ తన కార్యాలయంలోఫిర్యాదిని మిగిలిన రూ.4,00,000 లంచం కోసం మళ్ళీడిమాండ్ చేసి, బెదిరించాడు. ఏసీబీకి చెందిన సెంట్రల్ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) బృందం అతడిని తనకార్యాలయంలో పట్టుకుంది. ఈ విధంగా, ఏఓ తనకు అక్రమప్రయోజనం చేకూర్చుకోవడానికి అనుచితంగా నిజాయితీ లేకుండా ప్రవర్తించాడు. ఏఓ నివాసంలో సోదాలు నిర్వహించబడ్డాయి. సోదాల సమయంలో లెక్కల్లో చూపని రూ.13,00,000/- నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు లభించి, స్వాధీనం చేసుకున్నారు. ఏఓఆస్తులకు సంబంధించి తదుపరి ధృవీకరణ కొనసాగుతోంది. అందువల్ల ఏఓను అరెస్టు చేసి, జ్యుడిషియల్ రిమాండ్కోసం నాంపల్లిలోని ఎస్పీఈ ఏసీబీ కేసుల



Press Note No. 86 Date: 30.05.2026

INSPECTOR OF POLICE, CYBER CRIME POLICE STATION, TELANGANA CYBER SECURITY BUREAU IS IN ACB NET

A Case is registered against the Accused Officer Sri Bathula Mahendar, Inspector of Police, TG Cyber Security Bureau, Hyderabad for Criminal Misconduct. The AO had earlier demanded the bribe amount of Rs.9,00,000/- from the complainant for doing an official favour, i.e., not to involve the complainant's family members and friends in the Cyber Fraud Case registered at CCPS, TGCSB, Hyderabad. In furtherance of the said demand, the AO had already accepted the part payment of bribe amount of Rs.5,00,000/- by cash from the complainant.

Subsequently, on 30.05.2026, the AO again demanded and threatened the complainant for the remaining bribe amount of Rs.4,00,000/- at his office. The Central Investigation Unit (CIU) Team of ACB apprehended him at his office. Thus, the AO acted improperly and dishonestly to obtain undue advantage for himself.

Searches were conducted at the residence of the AO. During the searches, unaccounted cash amounting to Rs.13,00,000/-, gold ornaments, and certain property documents were found and seized. Further verification regarding the AO's assets is under progress.

Therefore, the AO is arrested and will be produced before the Hon'ble I Addl. Special Judge for SPE & ACB cases, Nampally for judicial remand. The case is under investigation. The details of complainant are withheld for security reasons.

CELL PHONE NUMBER -1064 (TOLL FREE NUMBER):
In case of demand of bribe by any Public Servant, the public are requested to contact Toll Free Number of ACB i.e., 1064 for taking action as per Law. ACB Telangana can also be contacted through social media platforms whatsapp (9440446106), facebook (Telangana ACB), X/formerly twitter (@Telangana ACB). The QR Code of ACB is displayed in all Government offices and prominent public to contact ACB, Telangana. The name and details of the victim/complainant will be kept secret.

Joint Director (CZ),
I/c Joint Director (CIU),
Anti-Corruption Bureau,
TG., Hyderabad.

మొదటిఅదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరచడం జరుగుతుంది. కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాలదృష్ట్యా ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్): ఏదైనా ప్రభుత్వ అధికారిలంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్యతీసుకోవడం కోసం ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్అయిన 1064ను సంప్రదించవలసిందిగా కోరారు.

# విత్తన దుకాణాలపై.. టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

నిజామాబాద్/మే 30/(జన సంఘర్షణ)

నిజాంబాద్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కల్తీ విత్తనాల నివారణే ధ్యేయంగా వ్యవసాయ, పోలీస్, సీడ్ సర్టిఫికేషన్ శాఖల అధికారులు సంయుక్తంగా ఈ దాడులు చేపట్టారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో దుకాణాలలోని స్టాక్ రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలు, విత్తన ప్యాకెట్ల లాట్ నంబర్లు, సర్టిఫికేషన్ గడువు తేదీ (వాలిడిటీ) తదితర వివరాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామన్నారు. అధిక లాభాల కోసం కల్తీ విత్తనాలు విక్రయించి రైతులను మోసం చేయాలని చూస్తే



చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన విక్రేతలు, రైతులు తప్పనిసరిగా కింది నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. రైతులు విత్తనాలను కేవలం లైసెన్స్ పొందిన అధికారిక డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన సమయంలో డీలర్ల నుండి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలి. రైతులు కొనుగోలు చేసిన విత్తన రసీదులను, బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి. విత్తన డీలర్లు తమ దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, ధరల సమాచార బోర్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ నిల్వలను నమోదు చేయాలి. కేవలం గుర్తింపు పొందిన, నాణ్యమైన విత్తన కంపెనీల నుండి మాత్రమే విత్తనాలను సేకరించి రైతులకు అందుబాటులో ఉంచాలి. ఈ ఆకస్మిక తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి, మహేందర్ రెడ్డి, సీడ్ మేనేజర్ వినయ్, ఏఎస్ఐఐ గంగారాం, ఏఈఓ చక్రపాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. కానిస్టేబుల్ మృతి, భార్యా పిల్లలకు గాయాలు


ఖమ్మం, /మే 30/(జన సంఘర్షణ)



ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని రామానుజవరం గ్రామ సమీపంలోని గ్రీన్ఫీల్డ్ హైవేపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ పోలీసు కానిస్టేబుల్ మృతి చెందగా, ఆయన భార్య, కుమార్తె గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అన్నవరం నుంచి హైదరాబాద్కు వెళ్తున్న కారు అదుపుతప్పి రహదారి ఎడమవైపు ఉన్న రేకు బారికేడును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు కారు పల్టీలు కొట్టి హైవేపై ఎగిరిపడింది. ఈ ప్రమాదంలో కారును నడుపుతున్న స్వర్ణకంటి జస్వంత్ (36), అలియాస్ అశోక్, అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన హైదరాబాద్కు చెందినవారు కాగా, ప్రస్తుతం బొల్లారం పోలీస్ స్టేషన్లో 2021 బ్యాచ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రమాదంలో జస్వంత్ భార్య జ్యోతి కిరణ్ మౌనికకు కాలు విరగగా, కుమార్తె మాన్య (6) కాలుకు గాయాలయ్యాయి. కుమారుడు కళ్యాణ్ రామ్ (4) ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. కుటుంబ సభ్యులు అన్నవరం దేవస్థానం దర్శించుకుని హైదరాబాద్కు తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ విషాద ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. గాయపడిన భార్య, పిల్లలను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. కానిస్టేబుల్ జస్వంత్ మృతితో పోలీసు శాఖలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బైక్ కొనివ్వలేదన్న కోపంతో భార్య హత్య.. అనంతరం భర్త ఆత్మహత్య

సంగారెడ్డి జిల్లా:/మే 30/(జనసంఘర్షణ)



సంగారెడ్డి జిల్లా: కుటుంబ కలహాలు ఓ నవవివాహిత ప్రాణాన్ని బలితీసుకోగా, చివరికి భర్త కూడా ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన సంగారెడ్డి జిల్లా కొండపూర్ మండలంలో చోటుచేసుకుంది. కొండపూర్ మండలం మారేపల్లికి చెందిన బిదాసరి అంజయ్య (25)కు 11 నెలల క్రితం నారాయణఖేడ్ మండలం సంజీవ్రావుపేటకు చెందిన లిలియాదమ్మ (20)లితో వివాహం జరిగింది. పెళ్లి అనంతరం అంజయ్య మారేపల్లి శివారులో ఓ మామిడి తోటను కౌలుకు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు.అయితే అంజయ్య మద్యానికి బానిస కావడంతో తరచూ కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అత్తింటి వారు తనకు బైక్ కొనివ్వాలని భార్య యాదమ్మపై ఒత్తిడి తెస్తూ తరచూ వాగ్వాదాలకు దిగేవాడని స్థానికులు తెలిపారుఈనేపథ్యంలో శుక్రవారం మరోసారి భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన అంజయ్య, ఇంట్లోనే యాదమ్మను చున్నీతో ఉరివేసి హత్య చేసినట్లు సమాచారం. భార్యను హత్య చేసిన అనంతరం పోలీసులు తనను అరెస్టు చేసి జైలుకు పంపుతారనే భయంతో అంజయ్య కూడా ఘటనాస్థలికి సమీపంలోని మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ఎల్లమ్మబండలో సీతారామచంద్ర స్వామి మహోత్సవ ఉత్సవాలు

- ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజాలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్.

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని శివమ్మ కాలనీలోని రామాలయం ఐదోవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి మహోత్సవ ఉత్సవాలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ రాంచందర్, వైస్ చైర్మన్ కె.నరసింహులు, ట్రెజరర్ సిద్ధయ్య, గిరి, సతీష్, కృష్ణ, మన్యం, చారి, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, మే 30, (జన సంఘర్షణ):




కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం రోజు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరిని కలిసి కూకట్పల్లి నియోజకవర్గం కైతలాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక నిరుపేదలకు అలాగే కూకట్పల్లి నియోజకవర్గంకు చెందిన విలేకరులకు కేటాయించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అమృత నగర్ తండావాసులకు 62 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించామని, అలాగే మిగిలినవి స్థానికులకు కేటాయిస్తూ మరియు పత్రికా విలేకరులకు కేటాయించాలని కలెక్టర్ ని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు తులసిరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ మందిర్లో హిందూ సమ్మేళనం ‘ కరపత్ర ఆవిష్కరణ’ శ్రీ నానా మహరాజ్ చేతులమీదుగా ప్రారంభోత్సవం

పోతంగల్/మే30/(జన సంఘర్షణ)



మన పోతంగల్ ఉప మండల హిందూ సమ్మేళనం కరపత్ర ఆవిష్కరణ నానా మహరాజ్ చేతులమీదుగా బాలాజీ మందిర్ లో తేదీ 30-05-2026 శనివారము ఉ.10:00 గంటలకు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండలం వివిధ గ్రామాల హిందూ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చేయాలని బిజెపి ఆధ్వర్యంలో నిరసన



**తుర్కపల్లి ,మే 30 ,**

తుర్కపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు యుద్ధాల ప్రభావంతో పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరిగిన విషయం ప్రజలకు తెలుసునని అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో ఇంధన ధరలను పరిశీలించి తెలంగాణ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించి వ్యాట్ తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ప్రజా సమస్యలను పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం పైన చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని అన్నారు. కేవలం ప్రచార కార్యక్రమాలు, రీల్స్ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ ,రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషా, జిల్లా మీడియా కో కన్వీనర్ బానోతు శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్ ,జిల్లా యువ మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్ ,గుండెబోయిన

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ







**దౌల్తాబాద్,మే 30**

మండల పరిధిలోని చెట్ల నర్సపల్లి గ్రామంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు సర్పంచ్ దుబాషి లక్ష్మీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, బిస్కెట్లు, టవల్స్ పంపిణీ చేశారు. అలాగే కూలీలు ఎండకు ఇబ్బంది పడకుండా పనిస్థలంలో టెంట్ ఏర్పాటు చేసి నీడ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుబాషి లక్ష్మీ మాట్లాడుతూ, మండుతున్న ఎండల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర ఎంతో కీలకమైందని, వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో కూలీలు తగిన జాగ్రత్తలు పాటించాలని, తరచూ నీరు, మజ్జిగ వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పనివేళల్లో విశ్రాంతి కోసం టెంట్ ఏర్పాటు చేయడం ద్వారా ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దుబాషి భాస్కర్, కాంగ్రెస్ యూత్ నాయకులు బాల్ శేఖర్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటతో చిన్నారుల భవిష్యత్కు బలమైన పునాది

**కోనాపూర్ అంగన్వాడి కేంద్రంలో యూనిఫాంల పంపిణీ**

**ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచన**



**దౌల్తాబాద్,మే 30**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట--అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ సెక్టార్లో ఉన్న కోనాపూర్ అంగన్వాడి కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అందె రుక్మిణి రాజిరెడ్డి, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు యూనిఫాంలను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ గిరిజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బాల్యంలోనే విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సామాజిక నైపుణ్యాల అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను సైతం ప్రభుత్వం సమర్ధవంతంగా అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు సంస్కరణలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. చిన్నారులకు యూని

# మోటర్ పంప్ సెట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, మే 30**



తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో పోచమ్మ గుడి వద్ద గల బోరు కు బిగించిన మోటర్ పంప్ సెట్ ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, సర్పంచ్ సోన్నాయిల రఘు, ఉపసర్పంచ్ ఆకుల బాలయ్య, వార్డు సభ్యులు పిడుగు కావ్య కరుణాకర్, తోడేటి సత్యనారాయణ, తిరుమని నరేష్, సొల్లేటి రాజు, గ్రామస్తులు గోనె మధు, తోడేటి శ్రీరాములు, ఆనందచారి, పిడుగు శ్రీను, పిడుగు కిష్టయ్య, వెంకటేష్ ,మేకల సుధాకర్ పాల్గొన్నారు

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తుర్కపల్లి ,మే 30**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన చిన్నూరి భాను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబానికి 5000 రూపాయలు, గ్రామానికి చెందిన గోర్ల లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పం చ్ పోగుల ఆంజనేయులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పరా మర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో విద్యారంభ సర్టిఫికెట్లు, యూనిఫాంల పంపిణీ.







**దౌల్తాబాద్ మే 30**

దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసుకుని మొదటి తరగతికి ప్రవేశిస్తున్న చిన్నారులకు విద్యారంభ సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు అంగన్వాడి ప్రీ-స్కూల్ పిల్లలకు యూనిఫాంలను సర్పంచ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ప్రీ-స్కూల్ పిల్లల నమోదు డ్రైవ్ను నిర్వహించి తల్లిదండ్రులకు అంగన్వాడి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రీ-స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, తండ్రులు, చిన్నారులు, ఆయాలు తదితరులు హాజరై విజయవంతం చేశారు. గ్రామంలో ప్రతి చిన్నారి అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యమైన ప్రాథమిక విద్యతో వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సూపర్వైజర్ గిరిజ, ఉప సర్పంచ్ దుర్గని దీపిక మధుసూదన్, వార్డ్ మెంబర్ మద్దెల భాగ్యలక్ష్మి మల్లేష్, అంగన్వాడి టీచర్లు నాగాంజలి, రేఖ పాల్గొన్నారు.

# 1000 రోజుల ప్రాముఖ్యతపై గర్భిణీలకు అవగాహన.

**దౌల్తాబాద్ మే 30**

దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు, బాలింతల కోసం మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో తొలి 1000 రోజుల పాత్ర, పోషకాహారం, ఆరోగ్యకరమైన అలవాట్లపై వివరించారు. అనంతరం గర్భిణీలకు దుస్తుల పంపిణీ చేశారు. అలాగే అమ్మ మాట,అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి, అంగన్వాడి సేవల

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co